www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం

తెలుగు దినపత్రిక

సంపుటి - 2 సంచిక -295 గురువారం 9 జనవరి 2025 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజీలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

# అభివృద్ధి లక్ష్యాలకు అండగా ఉంటా

- భుజంభుజం కలిపి అభివృద్ధి కోసం నడుస్తా
- ప్రజల ఆశలు,ఆశయాల సాధనకు మద్దతు ఇస్తా
- రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు
- శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు
- 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యం
- విశాఖపట్టణం బహిరంగ సభలో ప్రధాని మోడీ వెల్లడి

విశాఖపట్నంజనవరి 08 ప్రజావినికిడి: ముఖ్యమంత్రి చంద్రబాబు పెట్టుకున్న లక్ష్యాలకు తాము ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భరోసా ఇచ్చారు. రాష్ట్ర ప్రజల ఆశలు, ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తామని మోదీ హామీ ఇచ్చారు.ఏపీలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా విశాఖ ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. 'ఆంధ్రప్రదేశ్ ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు. మీ ఆశీర్వాదంతో 60 ఏళ్ల తర్వాత తొలిసారి మేం మూడోసారి అధికారంలోకి వచ్చాం. రాష్ట్రానికి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నాం. 2047 నాటికి 2.5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ రాష్ట్రంతో భుజం భుజం కలిపి నడుస్తాం. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని మోడీ అన్నారు

మిగతా 2లో







## తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రాల వద్ద తోపులాట.. ఆరుగురు మృతి

2లో.

## గ్రూప్-3 ప్రిలిమనరీ కీ విడుదల

12 వరకు అభ్యంతరాల స్వీకరణ

మే 1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు

టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం వెల్లడి



2లో.

## కేసులు అసలు సమస్యే కాదు

ఫార్ములా కేసులో పైసా అవినీతి లేదు


న్యాయం కోసం సుప్రీంలో నేను కొట్లాడుతా

రైతు, ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు కొట్లాడాలి

బిఆర్ఎస్ డైరీ ఆవిష్కరణలో కెటిఆర్ పిలుపు



2లో.




## లాయర్‌తో విచారణ కుదరదు

కెటిఆర్‌కు హైకోర్టులో మరోమారు చుక్కెదురు కనుచూపు మేరలో లాయర్ ఉండేలా అనుమతి ఎసిబి విచారణకు సహకరించాలని సూచన



2లో.

చీకుర్తి సుదర్శన్, మామిడిపల్లి గ్రామ యువకుల &
వాలిబాల్ అసోసియేషన్ మహబూబ్‌నగర్ వారి ఆధ్వర్యంలో
5వ రాష్ట్ర స్థాయి వాలిబాల్ టోర్నమెంట్ - 2025
Open to all volleyball tournament

మజీద్ మామిడిపల్లి యూత్ వాలిబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలియజేయునది ఏమనగా ప్రాథమిక పాఠశాల వాలిబాల్ గ్రౌండ్, గ్రామం మజీద్ మామిడిపల్లి, మండలం నందిగామ, జిల్లా రంగారెడ్డి నందు రాష్ట్ర సాయి వాలిబాల్ క్రీడా ఉత్సవాలు నిర్వహించుటకు నిర్ణయించబడినది. కావున టోర్నమెంట్ ని విజయవంతం చేయగలరని మనవి.

తేది: 18 మరియు 19 జనవరి 2025

| ఓపెన్ టు ఆల్ విభాగం | రూరల్ విభాగం |
|---|---|
| మొదటి బహుమతి 50,000/- | మొదటి బహుమతి 20,000/- |
| రెండో బహుమతి 25,000/- | రెండో బహుమతి 10,000/- |
| మూడో బహుమతి 10,000/- | మూడో బహుమతి 5,000/- |

1. ఎంట్రీ ఫీస్ 300/-
2. 18-01-2025 ఉ॥ 10:00 గంటలకు వచ్చిన జట్లకు ఎంట్రీ ఫీస్ ఉండదు.
3. నిర్ణయిత సమయంలో రాని జట్లు క్రాస్ చేయబడును.
4. ఒక జట్టులో ఆడిన ఆటగాడికి వేరే జట్టులో అవకాశం ఉండదు.
5. వీక్షకులకు మరియు క్రీడాకారులకు భోజన సౌకర్యం కలదు.
6. ప్రతి ఆటగాడు యూనిఫామ్ ధరించి పోటీల్లో పాల్గొనగలరు.
7. రూరల్ విభాగంలో పాల్గొన ఆటగాళ్ళు సొంత గ్రామానిక ఆడాలి అధార్‌కార్డ్ తప్పనిసరి.
8. రూరల్ విభాగంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ మరియు రంగారెడ్డి జిల్లాలోని క్రీడాకారులకు మాత్రమే అనుమతి.
9. ఎంపైర్ మరియు ఆర్గనైజింగ్ నిర్ణయం తుది నిర్ణయం. ఆటగాళ్ళు ఈ విషయంలో నిర్వాహకులకు సహకరించవలెను.
10. రెండు రోజుల వాలిబాల్ టోర్నమెంట్ కావున సకాలంలో విచ్చెయగలరు.





ఆర్గనైజర్స్

ఏ. మహేష్ 8328425794, ఏ. శ్రీధర్ 9948393155

షఫీ 9948631724, వినయ్ 6303992124

రవి 9542208552

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# అభివృద్ధి లక్ష్యాలకు అండగా ఉంటా

(మొదటి పేజి తరువాయి)

ఐటీ, టెక్నాలజీకి ఆంధ్రప్రదేశ్ ప్రధాన కేంద్రం కానుంది. ఈ ప్రాజెక్టులు రాష్ట్ర అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయి. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి మా లక్ష్యం. దేశంలో 2 గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. దానిలో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతో మందికి ఉపాధి లభిస్తుందని భరోసా ఇచ్చారు.'నక్కపల్లిలో బల్క్‌డ్రగ్ పార్కుకు శంకుస్థాపన చేశాం. కేవలం 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వే జోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయి. రాష్ట్రంలో ఇప్పటికే 7 వందేభారత్ రైళ్లు నడుస్తున్నాయి. అమృత్ భారత్ కింద ఏపీలోని 70కి పైగా రైల్వేస్టేషన్లు ఆధునికీకరణ చేపట్టాం' అని ప్రధాని మోడీ వివరించారు. మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించారు. ఈ క్రమంలో నేడు విశాఖపట్నంలో రూ.2.08 లక్షల కోట్ల విలువైన ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మాట్లాడిన ప్రధాని తన అభిమానాన్ని చూపించే అవకాశం ఇప్పుడు వచ్చిందని పేర్కొన్నారు. తెలుగులో ప్రసంగం మొదలు పెట్టిన ప్రధాని మోదీ.. ఆంధ్ర ప్రజల ప్రేమ, అభిమానానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఐదేళ్ల తర్వాత ఏపీలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. చంద్రబాబు స్పీచ్‌తో సిక్సర్ కొట్టారని పేర్కొన్నారు. 60 ఏళ్ల తర్వాత దేశంలో మూడోసారి ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని మోదీ గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో చంద్రబాబు లక్ష్యాలకు మేం ఎప్పుడూ అండగా ఉంటామని ప్రధాని అన్నారు. ఏపీ ప్రజల ఆశలు, ఆశయాలకు మద్దతుగా నిలుస్తామని చెప్పారు. ఏపీకి అన్ని రంగాల్లో మద్దతుగా నిలుస్తున్నామని, ఏపీతో భుజం భుజం కలిపి నడుస్తామని మోదీ పేర్కొన్నారు. ఇవాళ తలపెట్టిన ప్రాజెక్టులు రాష్ట్ర వికాసానికి తోడ్పడతాయని ప్రధాని వెల్లడించారు. దీంతోపాటు ఐటీ, టెక్నాలజీకి ఏపీ ప్రధాన కేంద్రం కానుందని ప్రధాని మోదీ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులు ఏపీ అభివృద్ధిని సరికొత్త శిఖరాలకు చేరుస్తాయని
ప్రధాని మోదీ అన్నారు. 2030లోగా 5 మిలియన్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయడమే మా లక్ష్యమని ప్రధాని తెలిపారు. నవయుగ పట్టణీకరణకు ఏపీ సాక్ష్యంగా మారబోతోందని ఈ సందర్భంగా మోదీ చెప్పారు. విశాఖ ప్రత్యేక రైల్వే జోన్ డిమాండ్ చాలా కాలంగా ఉందని, చిరకాల కోరిక ఈరోజు నెరవేరిందన్నారు. రైల్వే జోన్ రాకతో వ్యవసాయంతోపాటు అనేక వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయన్నారు. ఏపీ అభివృద్ధి మా విజన్ అని మరోసారి గుర్తు చేశారు ప్రధాని మోదీ. 'దేశంలో రెండు గ్రీన్ హైడ్రోజన్ హబ్‌లు వస్తుంటే.. అందులో ఒకటి విశాఖకు కేటాయించాం. గ్రీన్ హైడ్రోజన్ హబ్ ద్వారా ఎంతోమందికి ఉపాధి లభిస్తుంది. నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేశాం. 3 రాష్ట్రాల్లోనే ఇలాంటి బల్క్ డ్రగ్ పార్కులు వస్తున్నాయి. చెన్నై-బెంగళూరు పారిశ్రామిక కారిడార్‌లో క్రిస్ సిటీ భాగం అవుతుంది. ఇప్పటికే శ్రీసిటీ ద్వారా ఏపీలో తయారీరంగం ఊపందుకుంది. దక్షిణ కోస్తా రైల్వే జోన్‌కు పునాదిరాయి వేశాం. రాష్ట్ర అభివృద్ధిలో రైల్వే జోన్ కీలకం కానుంది. రైల్వే జోన్ ద్వారా రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరుతుంది. రైల్వేజోన్ వల్ల వ్యవసాయ, పర్యాటక రంగాలు ఊపందుకుంటాయని ప్రధాని మోదీ అన్నారు. ప్రధాని మోడీ అంతకుముందు విశాఖలో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్నారు. దీనికి భారీగా జనం హాజరై మోడీకి అభివాదం తెలిపారు. బహిరంగ సభలో ప్రధాన ప్రసంగాన్ని తెలుగులో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అనువాదం చేసి అందించారు.

# కేసులు అసలు సమస్యే కాదు


**ఫార్ములా కేసులో పైసా అవినీతి లేదు**
**న్యాయం కోసం సుప్రీంలో నేను కొట్లాడుతా**
**రైతు, ప్రజా సమస్యలపై పార్టీ శ్రేణులు కొట్లాడాలి**
**బిఆర్ఎస్ డైరీ ఆవిష్కరణలో కెటిఆర్ పిలుపు**



హైదరాబాద్,జనవరి 08 ప్రజావినికిడి:
కేసులు అసలు సమస్యే కాదు. రైతు భరోసా విషయంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న మోసాన్ని ప్రజలకు వివరంగా చెప్పాలి. ఈ కేసుపై నేను పోరాడతాను. భారాస నేతలు కేసు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నేను తప్పు చేయలేదు.. ఎవరికీ భయపడను' అని పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. తెలంగాణ భవన్‌లో భారాస డైరీని ఆ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు, ఎమ్మెల్సీలు, నేతలు హాజరయ్యారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి కేటీఆర్ మాట్లాడారు. ఫార్ములా ఈరేసు కేసు గురించి నేను చూసుకుంటాను. ఏసీబీ కేసు పెద్ద విషయం కాదు. నా కేసుల గురించి ఆందోళన, ఇబ్బంది లేదు' అని అన్నారు. సుప్రీంకోర్టులో న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. ఈ రేసులో ఒక్క పైసా కూడా అవినీతి జరగలేదని వెల్లడించారు. బీఆర్ఎస్ కార్యకర్తలు రైతు, ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పిలుపు నిచ్చారు. 2025లో బీఆర్ఎస్‌కు కొత్త కమిటీలు పూర్తి చేస్తామన్నారు. గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి కమిటీలు నియమిస్తామన్నారు. ఈఏడాది పార్టీ అధ్యక్షుడిని ఎన్నుకుంటామని తెలిపారు. జిల్లాల్లోనే పార్టీ క్యాడర్‌కు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్‌ను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. రైతన్నకు జరుగుతోన్న మోసాన్ని ప్రజలకు వివరించాలని.. మెత్తంగా 30 శాతం రుణమాఫీ మాత్రమే జరిగిందని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ'2001లో కేసీఆర్ పార్టీ పెట్టిన నాడు ఉన్న ఇబ్బందులతో పోల్చితే ఇప్పుడు ఉన్నవి పెద్దవి కాదు. ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ బిడ్డగా, ఆయన తయారు చేసిన సైనికుడిగా నేను ఎంతో ధైర్యంగా ఉంటా. తెలంగాణలో 90 లక్షల మంది మహిళలకు నెలకు రూ. 2,500 ఇస్తున్నట్లు ఢిల్లీ కాంగ్రెస్ నేతలు అబద్దాలు చెబుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఆనాడు డైరీ ఆవిష్కరణలు ఉద్యమ కేంద్రాలుగా ఉండేవని... నేటి డైరీ ఆవిష్కరణ తిరిగి బీఆర్ఎస్‌ను అధికారంలోకి వచ్చేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి సంవత్సర కాలంగా చేసింది ఎగవేతలు, కేసులే అని వ్యాఖ్యలు చేశారు. ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అంటూ ఎద్దేవా చేశారు. డైవర్షన్‌లు తప్ప రేవంత్ రెడ్డి చేసింది ఏమిలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసమే రైతు భరోసా వేస్తారని ఆరోపించారు. అధికారంలోకి రాగానే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్‌లు పెంచిందన్నారు.
ఎవరు ప్రశ్నిస్తే వాళ్ళ మీద కేసులు పెట్టి అణిచివేసే ప్రయత్నం చేస్తున్నారు అంటూ ముఖ్యమంత్రిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి భూములకు ఆరులైన్ల రోడ్లు వేసుకుంటున్నారని.. అప్పులపై అసెంబ్లీలోనే ప్రభుత్వం నోరు మూయించామన్నారు. లగచర్ల రైతులకు అండగా కేటీఆర్ నిలబడ్డారని.. కేటీఆర్ ఉద్యమకారుడు, కార్యకర్తే అని తెలిపారు. ఆయనకు ఆపద వస్తే పార్టీ అంతా అండగా ఉండాలని కోరారు. కేటీఆర్‌పై అక్రమ కేసు పెట్టి అన్యాయంగా ఇరికించే ప్రయత్నం చేస్తున్నారు. దృష్టి మళ్లింపు తప్ప ప్రజలకు రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఒక్కసారి రైతు భరోసా ఇచ్చి మళ్లీ ఎగ్గొడతారు. ఢిల్లీకి కమీషన్లు పంపేందుకు డబ్బులు ఉన్నాయి కానీ... పేదలకు ఇవ్వడానికి డబ్బులు లేవంటున్నారు. ప్రశ్నించినందుకే కేటీఆర్‌పై అక్రమ కేసులు పెడుతున్నారని హరీశ్‌రావు అన్నారు.

# లాయర్‌తో విచారణ కుదరదు

**కెటిఆర్‌కు హైకోర్టులో మరోమారు చుక్కెదురు కనుచూపు మేరలో లాయర్ ఉండేలా అనుమతి**
**ఎసిబి విచారణకు సహకరించాలని సూచన**



హైదరాబాద్,జనవరి 08 ప్రజావినికిడి:
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు తెలంగాణ హైకోర్టులో చుక్కెదురయ్యింది. ఎసిబి విచారణలో లాయర్‌ను అనుమతించేది లేదని స్పష్టం చేసింది. అయితే లాయర్ కనుచూపు మేరలో ఉండేలా మాత్రం హైకోర్టు అనుమతించింది. కేటీఆర్ వేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై బుధవారం మధ్యాహ్నం 4 గంటలకు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసు విచారణలో తనతోపాటు న్యాయవాది ఉండాలంటూ కేటీఆర్ కోరడాన్ని కోర్టు ఆక్షేపించింది. కేటీఆర్‌తోపాటు లాయర్ ఉండేందుకు హైకోర్టు నిరాకరించింది. విచారణ సమయంలో లాయర్‌తో కలిసి కూర్చునే అవకాశం లేదని తేల్చి చెప్పింది. సీసీ టీవీ పర్యవేక్షణ లేదా కేటీఆర్ కనిపించేంత దూరంలో న్యాయవాది ఉండేందుకు అనుమతి ఇచ్చింది. ఏసీబీ అధికారులు విచారణ చేస్తున్నప్పుడు న్యాయవాది రాంచందర్‌రావు విజిబుల్ డిస్టెన్స్‌లో ఉండేందుకు హైకోర్టు అంగీకరించింది. నేరుగా కేటీఆర్ పక్కన విచారణలో పాల్గొనేందుకు నిరాకరించింది. రేపు ఏసీబీ అధికారుల ఎదుట విచారణకు హాజరుకావాలని కేటీఆర్‌కు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణపై అభ్యంతరాలు ఉంటే మళ్లీ కోర్టుకు రావొచ్చని తెలిపింది. విచారణ సందర్భంగా న్యాయమూర్తికి కేటీఆర్ వెంట వెళ్లే లాయర్ పేరును న్యాయవాది ప్రభాకర్ రావు తెలిపారు. కేటీఆర్ వెంట మాజీ అడ్వకేట్ జనరల్ జే రామచంద్రరావు వెళ్తారని న్యాయమూర్తికి తెలిపారు. కేటీఆర్‌కు కనిపించే దూరంలో న్యాయవాది ఉంటారని జడ్జి చెప్పారు. కేటీఆర్‌ను ఒక గదిలో, లాయర్‌ను ఒక గదిలో కూర్చోబెట్టి.. విచారణ కనిపించేలా చర్యలు తీసుకోవాలని కోర్టు ఏఏజీకి సూచించింది. లైబ్రరీ విండో నుంచి కేటీఆర్ విచారణను చూడొచ్చని ఏఏజీ కోర్టుకు తెలిపారు. ఇక కేటీఆర్ విచారణను ఆడియో, వీడియో రికార్డు చేయాలని ఆయన తరపు న్యాయవాది కోర్టును కోరారు. ఇందుకు హైకోర్టు నిరాకరించింది. సీసీటీవీ పర్యవేక్షణలో కేటీఆర్‌ను విచారించాలని కోర్టు ఆదేశించింది.

## తిరుపతిలో వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రాల వద్ద తోపులాట..

# ఆరుగురు మృతి



తిరుమలజనవరి 08 ప్రజావినికిడి:
తిరుమలలో ఈ నెల 10 నుంచి 19 వరకు వైకుంఠ ద్వార దర్శనాలు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. ఈ దర్శనాల కోసం తిరుపతి, తిరుమలలో రేపటి నుంచి టోకెన్ల జారీకి టీటీడీ ఏర్పాట్లు చేసింది. అయితే, భక్తులు ముందుగానే టోకెన్ జారీ కేంద్రాల వద్దకు భారీగా తరలివచ్చారు. ఈ క్రమంలో, తిరుపతిలోని శ్రీనివాసం, బైరాగిపట్టెడ, సత్యనారాయణపురం వద్ద ఉన్న టోకెన్ జారీ కేంద్రాల వద్ద భక్తుల మధ్య భారీగా తోపులాట చోటుచేసుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు సొమ్మసిల్లి పడిపోవడంతో వారిని తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించారు. వారిలో చికిత్స పొందుతూ ఆరుగురు మృతి చెందారు. వారిలో ఐదుగురు మహిళలు ఉన్నట్టు గుర్తించారు. ఈ ఘటనపై స్పందించిన అధికారులు ఘటన స్థలాలకు చేరుకుని పరిస్థితిని చక్కదిద్దేందుకు ప్రయత్నిస్తున్నారు. వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ జారీ కేంద్రాల వద్దకు అదనపు పోలీసు బలగాలను తరలించారు.

## రోడ్డు ప్రమాద బాధితులకు నగదు రహిత చికిత్సలు

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కీలక ప్రకటన

న్యూఢిల్లీ,జనవరి 08 ప్రజావినికిడి: కేంద్ర రోడ్డు రవాణ శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కీలక పథకాన్ని ప్రకటించారు. రోడ్డు ప్రమాదానికి గురైన బాధితులకు నగదు రహిత చికిత్సను అందించేందుకు ప్రత్యేక పథకాన్ని అమలు చేయనున్నట్లు వెల్లడించారు. ఎవరైనా రోడ్డు ప్రమాదంలో గాయపడితే చికిత్సకు అయ్యే ఖర్చులో గరిష్ఠంగా రూ.1.50 లక్షలు ఈ పథకం ద్వారా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అయితే ఇది మొదటి ఏడు రోజుల చికిత్సకు అయ్యే బిల్లుకు మాత్రమే వర్తిస్తుందని పేర్కొన్నారు. ప్రమాద ఘటన జరిగిన 24 గంటల్లోగా పోలీసులకు సమాచారాన్ని అందిస్తేనే ఈ స్కీం ద్వారా నగదు రహిత చికిత్సను పొందొచ్చని గడ్కరీ స్పష్టం చేశారు. ఇప్పటికే ఈ పథకాన్ని పైలట్ ప్రాజెక్ట్ కింద పలు రాష్ట్రాల్లో అమలు చేస్తున్నట్లు చెప్పారు. 2025 మార్చి నాటికి దేశవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా హిట్ అండ్ రన్ కేసుల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ.2 లక్షలు చొప్పున ఎక్స్‌గ్రేషియాను అందిస్తామని గడ్కరీ తెలిపారు. పలు రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులతో కేంద్ర మంత్రి గడ్కరీ మంగళవారం సమావేశమయ్యారు. సమావేశం అనంతరం ఢిల్లీలోని భారత్ మండపంలో మీడియాతో మాట్లాడారు. రోడ్డు ప్రమాదాలకే తమ మొదటి ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. 2024లో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో 1.8 లక్షల మంది చనిపోయారని.. అందులో 30 వేల మంది హెల్మెట్ పెట్టుకోకపోవడం వల్లే మరణించినట్లు తెలిపారు. మృతుల్లో 66 శాతం మంది 18 నుంచి 34 ఏండ్ల మధ్య వయస్సుగల వారే ఉండటం బాధాకర విషయమన్నారు. ఇక స్కూళు
,, కాలేజీల్లో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్ల తప్పుల వల్ల 10,000 మంది పిల్లలు చనిపోయారని గడ్కరీ వివరించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వ్యక్తులు వాహనాలు నడపడం వల్ల మూడు వేల మంది మరణించినట్లు తెలిపారు.

## గ్రూప్-3 ప్రిలిమనరీ కీ విడుదల

హైదరాబాద్,జనవరి 08 ప్రజావినికిడి:: రాష్ట్రంలో 1,365 ఉద్యోగ ఖాళీలకు నిర్వహించిన గ్రూప్ -3 పరీక్ష ప్రిలిమినరీ కీని టీజీపీఎస్సీ విడుదల చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 1,401 కేంద్రాల్లో గతేడాది నవంబర్ 17, 18 తేదీల్లో ఈ పరీక్షలు నిర్వహించిన విషయం తెలిసిందే. మొత్తం మూడు పేపర్లుగా నిర్వహించిన ఈ పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 5.36లక్షల మంది దరఖాస్తు చేసుకోగా.. 2,69,483 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. గ్రూప్ 3 ప్రిలిమినరీ కీపై జనవరి 12 సాయంత్రం 5గంటల వరకు అభ్యంతరాలు స్వీకరించనున్నారు. ఇంగ్లిష్‌లోనే అభ్యంతరాలను తెలపాలని, అభ్యర్థులు లేవనెత్తిన అంశాలకు సంబంధించిన ఆధారాల కాపీలను ఆన్‌లైన్‌లో సబ్‌మిట్ చేయాలని సూచించారు. ఈ-మెయిల్, వ్యక్తిగతంగా వెళ్లి సమర్పించడాన్ని ఎట్టిపరిస్థితుల్లో అనుమతించబోమని స్పష్టంచేశారు. ఇదిలావుంటే మే 1 నుంచి కొత్త ఉద్యోగాలకు నోటిఫికేషన్లు విడుదల చేస్తామని టీజీపీఎస్సీ వెల్లడించింది. మార్చి 31లోగా ఉద్యోగ ఖాళీల వివరాలను ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినట్లు పేర్కొంది. ఖాళీల ప్రకారం నోటిఫికేషన్ల జారీపై ఏప్రిల్‌లో కసరత్తు చేస్తామని తెలిపింది. కొత్త నోటిఫికేషన్లు ఇచ్చి 6-8 నెలల్లో భర్తీ ప్రక్రియను పూర్తి చేస్తామని కమిషన్ ప్రకటించింది. గురువారం గ్రూప్-3 'కీ' విడుదల చేయనుంది. రెండ్రోజుల్లో గ్రూప్-2 'కీ' విడుదల చేయనున్నట్టు టీజీపీఎస్సీ తెలిపింది. షెడ్యూల్ ప్రకారం ఫలితాలు వచ్చేలా పనిచేస్తున్నామని టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం తెలిపారు. ఈనెల 11, 12 తేదీల్లో బెంగళూరులో పబ్లిక్ సర్వీస్ కమిషన్ల సదస్సు ఉంటుందని, ఉద్యోగ పరీక్షల విధానాలపై సదస్సులో చర్చించనున్నట్టు చెప్పారు.

## సిఎం రేవంత్‌తో పుల్లెల గోపీచంద్ భేటీ

### క్రీడాభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ



జనవరి 08 ప్రజావినికిడి:
సిఎం రేవంత్ రెడ్డిని ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. స్పోర్ట్‌పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని గోపీచంద్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. స్పోర్ట్ యూనివర్సిటీ, స్పోర్ట్ అకాడమీ ద్వారా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవడం శు భ పరిణామని గోపీచంద్ అభిప్రాయపడ్డారు. క్రీడాభివృద్ధికి తన వంతు సహకారం అందిస్తానని గోపీచంద్ తెలిపారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
గురువారం 9 జనవరి 2025

## మాజీ ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ మృతి కి సంతాప సూచకంగా 2 నిమిషాలు మౌనం పాటించిన పీఏసీ సమావేశం...




ప్రజావినికిడి,(హైదరాబాద్):బుధవారంరోజు గాంధీ భవన్ లో టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం జరిగింది. ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ అధ్యక్షతన సమావేశం జరుగగా.. ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసి వేణుగోపాల్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులతో కలిసి టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్,మాజీ ఎంపీ మధుయాష్కీ గౌడ్ హాజరయ్యారు.

## మారుతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..



ప్రజావినికిడి,(క్రొత్తపేట): కొత్తపేట డివిజన్ న్యూ మారుతి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున శ్రీమతి పి రామరెడ్డి, శ్రీమతి టీ సుజాత,పద్మ, సంతోషి రెడ్డిహర్ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ పాల్గొనడం జరిగింది. అనంతరం ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచినటువంటి వారికి బహుమానం ప్రదానం చేశారు, ఎల్బీనగర్ వారు మాట్లాడుతు, ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కాలనీ ప్రజలందరికీ ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు క్రిష్ణమూర్తి,ప్రభాకర్, కనుకయ్య, శ్రీనివాస్, శంకర్ రెడ్డి,నిరంకి రవి, నాయకులు మంచి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# డేంజరస్ డ్రైవింగ్ వద్దు

**షాద్ నగర్ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్**

**జాతీయ రహదారుల భద్రత వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సులు**




ప్రజావినికిడి,షాద్ నగర్ : నిబంధనలకు విరుద్ధంగా డేంజరస్ డ్రైవింగ్ చేయడం మంచిది కాదని యువత ఎల్లప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని షాద్ నగర్ ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్డిగ్రీ విద్యార్థులకు సూచించారు.జాతీయ రహదారుల భద్రత వారోత్సవాల సందర్భంగా విద్యార్థులను షాద్ నగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ తరఫున చైతన్యపరిచారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల,బిఎవిఎం డిగ్రీ కళాశాల,విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ.. హెల్మెట్ లేకుండా బైక్ నడపడం, లైసెన్సు లేకుండా వాహనాలు నడపడంత్రిబుల్ రైడింగ్,అత్యంత వేగంగా వాహనం డేంజరస్ డ్రైవింగ్, రాంగ్ రూట్ లో వాహనాలు నడపడం వల్ల ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల ఎన్నో ప్రమాదాలు జరుగుతున్నాయని విద్యార్థులకు వివరించారు.మైనర్ల చేతికి వాహనాలు ఇవ్వడం, డ్రంక్ అండ్ డ్రైవ్ లాంటి ట్రాఫిక్ రూల్స్ వ్యతిరేకమని ఎస్సై రవీందర్ నాయక్ తెలిపారు.యువత ట్రాఫిక్ రూల్స్ కచ్చితంగా పాటించాలని సూచించారు. నిధానమే ప్రధానమని రేష్ డ్రైవింగ్ వద్దని యువతి యువకులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా కళాశాలల ప్రిన్సిపల్ వైస్ ప్రిన్సిపల్ తదితర బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు గంగుల అంజలి యాదవ్..

**శుభాకాంక్షలు తెలిపిన కొలన్ హన్మంత్ రెడ్డి**



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలిగా గంగుల అంజలి యాదవ్ నియమించినసందర్భంగా బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని మధ్యదాపూర్వకంగా కలిశారు.అనంతరం హన్మంత్ రెడ్డి శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు.

# తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం...

**బిఆర్ఎస్ నేతలను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..**





ప్రజావినికిడి, (శంషాబాద్):జనవరి 08: తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ చేస్తూన్న అభివృద్ధిని చూసి ఇతర పార్టీల కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.మాజీ జెడ్పిటిసి తన్విరాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో శంషాబాద్ మండలం చౌదర్ గూడ గ్రామానికి చెందిన మాజీ వార్డు సభ్యురాలు తాళ్ల జయమ్మ మిత్ర బృందం బిఆర్ఎస్ నేతలతో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వీరందరికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ పార్టీలోకి నూతనంగా చేరిన వారందరూ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని వచ్చే స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు దిశగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పిలుపునిచ్చారు. మాజీ వార్డు సభ్యురాలు జయమ్మ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో చౌదర్ గూడ గ్రామకమిటీ అధ్యక్షులు మల్చలం దేవేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్చలం లింగమయ్య,పొగాకు మల్లేష్,మల్చలం జంగారావు, పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన తాళ్ల ఆంజనేయులు,తాళ్ల ప్రసాద్,తాళ్ల బిక్షపతి, తాళ్ల వంశీ,పొగాకు మహేష్,మునగాల పాండు,నాని,బక్క రాజేష్,సంఘ వినోద్, కుమ్మరి మహేష్, వెంకటేష్,నిక్కింటి వెంకటేష్,నడిగడ్డ శ్యామల,మల్చలం బేబీ,నడిగడ్డ జనమ్మ, కుమ్మరి భాగ్య,సంఘ కళ్యాణి,ఆకుల మంజుల,నడిగడ్డ చంద్రకళ,బక్క లావణ్య,మల్చలం అండాలు,మల్చలం లక్ష్మి,మునగాల లావణ్య కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.

## నల్లమల్లీస్ ఆదర్శ్ మహిళా చారిటబుల్ ట్రస్ట్ దశాబ్ది వార్షికోత్సవ వేడుకలు...



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్): మార్చి8 వ తేదీన ట్రస్ట్ పదవ వార్షికోత్సవం సందర్భంగా మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని అదేవిధంగా వివిధ రంగాలకు చెందిన మహిళలకు ఉత్తమ మహిళా పురస్కారం అందిస్తున్నామని ట్రస్ట్ ఫౌండర్ చైర్ పర్సన్ నల్లమల్లి సామ్రాజ్యలక్ష్మి (రాధ) తెలియజేశారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ని కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులుజె.శ్రీదేవి, ఏం.పద్మ,మీరాబాయి, పి.శశికళ,సరిత, విజయశ్రీ,అనిత, పుష్పవల్లి,దీప్తి,రాధిక, అనంతలక్ష్మి పాల్గొన్నారు.

## సీఎం కప్పు తెలంగాణ కరాట పోటీలలో స్టేట్ ఫస్ట్ గా నిలిచిన జోష్ణ




ప్రజావినికిడి,(తుర్కయంజాల్): తుర్కయంజాల్ మున్సిపాలిటీ సీఎం కప్పు తెలంగాణ కరాట పోటీలలో స్టేట్ ఫస్ట్ గా మునగనూరు గ్రామానికి చెందిన జోష్ణ ఈ సందర్భంగా జోష్ణ గురువు కరాట మాస్టర్ సుదర్శన్ మాట్లాడుతూ, హైదరాబాద్ కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల నుండి కరాట విద్యార్థులు కరాట పోటీల్లో పాల్గొనడం జరిగిందని ఈ పోటీలలో రంగారెడ్డి జిల్లా తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూరు గ్రామానికి చెందిన జోష్ణ మొదటి స్థానంలో స్టేట్ ఫస్ట్ గా మొదటి బహుమతి 20వేల రూపాయలు గెలుచుకుందని మాస్టర్ తెలిపారు.త్వరలో ఇండియా లెవెల్ లో మా కరాట విద్యార్థులు పాల్గొంటారని మంచి ప్రతిభ కనబరిచిన జోష్ణకి శుభాకాంక్షలు తెలుపుతున్నానని వారి తల్లిదండ్రులకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నానని మాస్టర్ సుదర్శన్ తెలిపారు.

## మున్సిపల్ కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలి...సిఐటియు

**కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలి..**

**సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్..**



ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి మండల్ ఆఫీస్ వద్ద తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో అర్హులైన కార్మికులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇండ్ల స్థలాలు కేటాయించాలని ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్, యూనియన్ నాయకులు నరసింహ ఎన్ ఎల్లమ్మ మాట్లాడుతూ,గత ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి,అనంతర కాలంలో మున్సిపల్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించకుండా కార్మికులకు అన్యాయం చేసిందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు మొదటి ప్రాధాన్యతగా ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చిందన్నారు. హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26,000 నిర్ణయించి అమలు చేయాలని పలు దపాలుగా విన్నవిస్తూ నిరసనలు తెలియజేస్తున్న, ప్రభుత్వం స్పందించడం లేదని అన్నారు. తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె పోరాటం చేయటానికి కూడా కార్మికులు సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వాలు ఉద్యోగులకు ఫస్ట్ తేదీన వేతనాలు వస్తున్నట్లు ప్రకటిస్తున్నదని కానీ మున్సిపల్ కార్మికుల విషయంలో అమలు చేయకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కార్మికులకు పారిశుద్ధ్యానికి అవసరమైన పనిముట్లు సకాలంలో అందించటం లేదని, వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులపై మున్సిపల్ అధికారుల వేధింపులు అరికట్టాలని కోరారు. కార్మికులకు వారాంతపు సెలవులు ఎన్ని సార్లు విన్నవించిన అమలు కావటం లేదన్నారు. అధికారులు చట్ట వ్యతిరేకమైన చర్యలకు పాల్పడుతున్నారని కార్మికులు ఐక్యంగా పోరాడి సాధించుకుంటారని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులకు పని ప్రాధాన్యతను బట్టి నిర్ణయించిన వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎంతోకాలంగా డ్రైవర్లుగా పనిచేస్తున్న కార్మికులకు 19500 వేతనం అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు టి శ్రీను లక్ష్మి వెంకటి,కే లక్ష్మి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగోల్ డివిజన్ అభివృద్ధి కి పలు సమస్యల పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలి.

**: సురేందర్ యాదవ్..**




ప్రజావినికిడి,(నాగోల్): బుధవారం రోజు జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఐఎఎస్ ని జిహెచ్ఎంసి క్యాంపు కార్యాలయంలో సురేందర్ యాదవ్ నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సురేందర్ యాదవ్ మాట్లాడుతూ,నాగోల్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో వీధి దీపాలు,రోడ్లు,పార్కు అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ ని కోరారు.

## మళ్లీ పెరిగిన బంగారం ధరలు

అమరావతి,: పుత్తడి ధర మరోమారు పెరిగింది..! వరుసగా మూడు రోజులు స్థిరంగా కొనసాగిన బంగారం ధరలు బుధవారం మళ్లీ పెరిగాయి. 2024లో గోల్డ్ రన్ హై స్పీడ్‌లో సాగింది. ఈ 2025లో కూడా అంతకుమించి బంగారం పరుగులు తీస్తుందని వ్యాపారవేత్తలు అంటున్నారు. దేశీయ మార్కెట్లో రూ.90 వేలకు చేరే ఛాన్స్ ఉందంటున్నారు..! ప్రస్తుతం 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి పై రూ.100 పెరగగా, 24 క్యారెట్లపై రూ.110 పెరిగింది. బులియన్ మార్కెట్‌లో బుధవారం (జనవరి 8) 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.72,250గా.. 24 క్యారెట్ల ధర రూ.78,820గా ఉంది. మరోవైపు నిన్న భారీగా పెరిగిన వెండి ధర నేడు స్థిరంగా ఉంది. బులియన్ మార్కెట్‌లో కిలో వెండి రూ.92,500గా నమోదైంది. తెలుగు రాష్టాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విశాఖ, విజయవాడలో కిలో వెండి రూ.లక్షగా కొనసాగుతోంది.

# చిల్లర గాళ్ళకు భయపడొద్దు..!



**మీడియా ఎల్లప్పుడూ వాస్తవాలు రాయాలి మీడియా ముసుగులో చలామణి అవుతున్నవారి భరతం పడతాం..**
**నేను ఇప్పటివరకు రాజకీయంగా ఎవరి జోలికి వెళ్లలేదు.. కక్ష సాధింపు చర్యలు చేపట్టలేదు..**
**నన్ను రెచ్చగొడితే ఫలితం అనుభవిస్తారు.. ప్రస్తుతం నేను అభివృద్ధి పై దృష్టి సారించా**
**గెలికితే గేలి అయ్యేది మీరే.. షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఫైర్..**

ప్రజావినికిడి,(షాద్ నగర్):
షాద్ నగర్ ఎమ్మెల్యేగా గెలిచాక నేను నా కార్యకర్తలు మా పనులు మేము చేసుకుంటూ వెళు_న్నాము నియోజకవర్గ అభివృద్ధిలో కార్యోన్ముఖులై ముందుకు సాగుతున్నాం.. రాజకీయాలకు అతీతంగా కక్ష సాధింపు చర్యలు లేకుండా అభివృద్ధి ప్రధాన ఎజెండాగా పాలన సాగిస్తున్నామని అనవసరంగా తనను రాజకీయ వివాదాల్లోకి లాగితే పరిస్థితులు మరోలా ఉంటాయని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హెచ్చరించారు. షాద్ నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, మీడియా వ్యవహారం తదితర స్థితిగతులపై స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మీడియా ప్రతినిధులతో ప్రత్యేకంగా మాట్లాడారు.మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, రఘునాయక్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ..మీడియా ఎల్లప్పుడూ వాస్తవాలే రాయాలని సూచించారు.ఎవరికి భయపడాల్సిన అవసరం లేదని తప్పు చేసిన వారు ఎంత పెద్ద వారైనా సరే వెరవకూడదని స్పష్టం చేశారు.ఎమ్మెల్యేగా ఏడాది కాలంలో కార్యకర్తలు,మీడియా, ప్రజలు, అధికారులు ఇలా అన్ని వర్గాలు తనకు సహకరించడంతోనే పెద్ద ఎత్తున నిధులు ప్రభుత్వం ద్వారా సమీకరించి ముందుకు సాగుతున్నామని, ఎప్పటికప్పుడు సమస్యలను బేరిజు వేసుకుంటూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని అన్నారు. తాను ఎమ్మెల్యేగా అయ్యాక రాజకీయాల్లో ఇలాంటి విద్వేషాలు కక్షపూరితంగా వ్యవహరించే పనులు చేయలేదని అందరితో కలిసిమెలిసి ఉంటున్నామని అన్నారు. రాజకీయంగా గిట్టని వారు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నట్టు దృష్టికి వచ్చిందని ఇలాంటివి పద్ధతి మార్చుకోకపోతే ఫలితం మరోలా ఉంటుందని చెప్పారు. వాస్తవాలు రాస్తే స్వీకరిస్తానని తప్పులు రాస్తే ఉపేక్షించబోనని అన్నారు.తన గురించి తన క్యాంపు కార్యాలయం గురించి ఏం తెలుసని అవాకులు చావాకులు పేలుతున్నారని పేర్కొన్నారు. నా ఇంటికి నా కార్యాలయానికి ఎవరు వచ్చినా పండో ఫలమో అన్నమో పెట్టే అలవాటు ఉందని తన వేతనం మొత్తం కార్యాలయ నిర్వహణకి ఇచ్చేస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పేద ప్రజలకు తన చేతనైనంత సాయం చేస్తానని ఎవరిని ఇబ్బందులు పెట్టే ప్రయత్నం చేయనని అన్నారు.మా మంచితనాన్ని అలుసుగా తీసుకొని పార్టీని కార్యకర్తలను బాధపెట్టే విధంగా ఎవరైనా ప్రవర్తిస్తే సహించబోనని అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సీసీ కెమెరాలు ఉన్నాయని,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని ఎవరైనా ఎప్పుడైనా సందర్శించవచ్చు అని ఇందులో ఎలాంటి దాపరికం ఉండబోదని వివరించారు. అనవసరంగా అప్రతిష్ట పాలు చేసే విధంగా "ప్రభుత్వ వ్యవహార కార్యకలాపాలకు" అడ్డు తగిలితే నష్టపోయేది వారేనని అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవలు అందించేందుకు ఏర్పాటు చేశారని ఇక్కడ నిబద్ధతతో స్వచ్ఛందంగా ప్రజలకు సేవలు అందించేవారు ఉన్నారని ఇక్కడ ఎవరికి ఏ ఇబ్బంది లేదని ప్రజలు నేరుగా వచ్చి రోజు కలిసి వెళుతుంటారని అనవసరంగా మీడియా విషయంలో కూడా అవాకులు చవాకులు మాట్లాడడం సబబు కాదన్నారు. మీడియా తప్పకుండా తన కార్యాలయానికి ఎల్లప్పుడూ వస్తూ వెళ్తూ ఉండాలని ప్రజల సమస్యలు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల గురించి లోకానికి తెలియజేయాల్సిన అవసరం వారిపై ఉందని అన్నారు. బరాబర్ మీడియా ప్రతినిధులు క్యాంపు కార్యాలయం వద్దకు కార్యక్రమాల కోసం వస్తారని ఇందులో ఎలాంటి సందేహం లేదని, ప్రజలు మీడియా ప్రతినిధులు అన్ని వర్గాలు తనకు సమానమని అన్నారు. చిల్లర చేతలకు తాను భయపడే వాడిని కాదని దీని వెనుక ఎవరు ఉండి చేయిస్తున్నారో కూడా తనకు తెలుసని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.ఎవరు ఎన్ని నాటకాలు టక్కుటమర విద్యలు చేసినా గ్రహించలేనంత అమాయకుడిని కాదని తాను కూడా అసాధ్యుడినేనని ఎమ్మెల్యే అన్నారు. కొందరు అమాయకుడిగా ముద్ర వేసి ఏదో ప్రజలకు కార్యకర్తలకు తప్పుడు సంకేతాలు పంపుతున్నారని తాను చదువుకున్నానని లోకం తీరు రాజకీయ శైలి అన్ని తెలుసని ఎమ్మెల్యే అన్నారు. ఎవరు ఏం చేస్తున్నారో తెలుసుకోలేనంత స్థితిలో తాను లేనని అందరి జాతకాలు తెలుసని దానికి అనుగుణంగానే ముందుకు వెళ్తానని ఎమ్మెల్యే సుతిమెత్తగా హెచ్చరించడం గమనార్హం. తనతోపాటు క్యాంపు కార్యాలయం, మీడియా ప్రతినిధుల పట్ల తప్పుడు ప్రచారం చేసిన వారిపై ఏలాంటి చర్యలు తీసుకోవాలో చట్టం పరిధిలో ఉంటుందని తన పని తాను చేసుకుని పోతానని తనను గెలికితే వారే గేలి అవుతారని వివరించారు. మీడియా ముసుగులో ఎవరు తప్పుగా వ్యవహరించిన ఉపేక్షించబోమని త్వరలోనే జిల్లా కలెక్టర్ ను ఈ వ్యవహారంలో సంప్రదిస్తానని తెలిపారు.

## కొందుర్గ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను ప్రారంభించిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### అందరి సహకారంతోనే అభివృద్ధి సాధ్యం..ఎమ్మెల్యే



ప్రజావినికిడి,(షాద్ నగర్):
బుధవారం రోజు కొందుర్గ్ మండల కేంద్రంలో కొందుర్గ్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలను షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..వ్యవసాయ ఆధారిత మండలాలైన కొందుర్గ్ మరియు చౌదరిగూడ మండలాలు మరింత అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో ఇంటిగ్రేటెడ్ స్కూల్,మిని స్టేడియం,పరిగి – షాద్ నగర్ రొడ్డును 4 లైన్స్ ల రొడ్డుగా విస్తరించే పనులను చేపట్టనున్నట్లు తెలిపారు.రాజకీయాలకు అతీతంగా మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం అని తెలియజేశారు. త్వరలో మండలంలో ఉన్న క్రీడాకారులకు అన్ని హంగులతో,అన్ని వసతులతో స్టేడియం ను అందుబాటులోకి తీయటానికి ప్రయత్నిస్తున్నాను అని తెలిపారు. క్రీడల్లో కూడా మంచిగా రాణించి రాష్ట్ర,దేశ స్థాయిలో ప్రాతినిధ్యం వహించాలని కోరారు.భవిష్యత్ లో క్రీడాల్లో రాణించడం వలన ఉద్యోగ అవకాశలు కూడా ఉంటాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ, క్రీడా కార్పొరేషన్ కి నిధులను కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఒలింపిక్ సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండ విజయ్ కుమార్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణా రెడ్డి,రాజేష్ పటేల్,యాదయ్య, రామయ్య గౌడ్,దామోదర్ రెడ్డి,అక్రమ్,కె కె కృష్ణ,రామకృష్ణ, శ్రీధర్ రెడ్డి,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఎంపీ క్యాంప్ కార్యాలయంలో మహబూబ్నగర్

## ఎంపీ డి.కె.అరుణమ్మను మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి షాద్ నగర్ నేతలు..



ప్రజావినికిడి,(షాద్ నగర్):
బుధవారంరోజు మహబూబ్నగర్ పట్టణంలోని ఎంపీ క్యాంప్ కార్యాలయంలో డీకే అరుణమ్మ ని మర్యాదపూర్వకంగా కలుసుకున్న బిజెపి చెందిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కక్కునూరి వెంకటేష్ గుప్తా, బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ ,వివిధ మండలానికి చెందిన బిజెపి నేతలు ఎంపీ గాని కలవడం జరిగింది ఈ సందర్భంగా షాద్నగర్ నియోజకవర్గం చెందిన రాజకీయ పరిస్థితులపై చర్చించడం జరిగింది.

## తల్లోజు ఆచారిని కలిసిన అఖిల భారత విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం



(ఎల్బీనగర్ ):జనవరి 8:
అఖిలభారతీయ విశ్వకర్మ మహాసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కౌలే జగన్నాథం బుధవారం నాడు మన కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుర్తి నియోజికవర్గం మాజీ బిసి కమిషన్ మెంబర్ అయినటువంటి తల్లోజు ఆచారి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన అఖిలభారత విశ్వకర్మ మహాసభ ద్వితీయ వార్షికోత్సవ సందర్భంగా వారికి మా రాష్ట్ర కమిటీ సభ్యులు అందరం మెమొంటో ఇచ్చి శాలువాతో సత్కరించడం జరిగింది.ఈ సమావేశానికి రాష్ట్ర కోశాధికారి ఆవంచ మురళి ఉపాధ్యక్షులు కాసోజు శ్రీనివాస చారి సలహాదారులు బొడ్డుపల్లి మాధవచారి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గుండాలను కఠినంగా శిక్షించాలి..

**బీజేవైఎం యువ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్..**

**జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మీకాంత్ రెడ్డి చెట్ల వెంకటేష్బీజేవైఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపిన బీజేపీ నాయకులు..**





ప్రజావినికిడి,(షాద్ నగర్:
భారతీయ జనతా పార్టీ కార్యాలయం పై కాంగ్రెస్ గుండాలు చేసిన దాడికి నిరసనగా షాద్ నగర్ మున్సిపాలిటీ చౌరస్తాలో యువమోర్చ రాష్ట్ర నాయకులు ప్యాట అశోక్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్ల వెంకటేష్, లక్ష్మీకాంత్ రెడ్డి, గిరిజన మోర్చనాయకులు మోహన్ సింగ్ నాయక్, పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ పట్టణ ఉపాధ్యక్షులు మల్చలం రాము సీనియర్ నాయకులు సుధాకర్ అప్ప, జంబుల నరసింహ, బాల్ రెడ్డి, యువమోర్చా నియోజకవర్గ అధ్యక్షులు పుట్నాల సాయి కుమార్ పట్టణ అధ్యక్షులు సాయికుమార్ గౌడ్ శివ,రంగన్న గౌడ్, తట్టేపల్లి నరసింహ, నక్క మల్లేష్, పిట్టల సురేష్,వివేక్, కిరణ్, కార్తీక్, సుమన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్యాట అశోక్ మాట్లాడుతూ.. బీజేపీ రాష్ట్ర పార్టీ కార్యాలయం పై నిరసన పేరుతో కాంగ్రెస్ అల్లరి మూకలు చేసిన దాడిని తీవ్రంగా ఖండించారు.ఇలాంటి సంస్కృతి కెసిఆర్ పాలనతో పోయింది, అనుకుంటే మళ్ళీ కాంగ్రెస్ పాలన లో కూడా పునరావృతం అవుతున్నాయని మండిపడ్డారు.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వీధి రౌడిల్లా ప్రదర్శిస్తున్నారు.మీకు చేతనైతే అభివృద్ధిలో పోటీ పడండి అంతేకానీ ఇలా దాడులకు పాల్పడితే తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణా కర్ణాటక లో తప్పా దేశంలో ఎక్కడా కనబడదని, ప్రపంచంలోనే అతిపెద్ద జాతీయ పార్టీ బీజేపీ అని,మా పార్టీ నాయకులు తలుచుకుంటే కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు,నాయకులు రోడ్లపై తిరగలేరని హెచ్చరించారు.కాంగ్రెస్ పార్టీ నాయకులు చెసిన దాడిలో బీజేపీ సీనియర్ నాయకులకు,బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు కు దళిత మోర్చా నాయకులకు గాయాలు అయ్యాయని అన్నారు.18 రాష్ట్రాలలో అధికారంలో ఉన్న పార్టీ బీజేపీ అని, కానీ ఇతర పార్టీలపై దాడులు చేయడం మా సంస్కారం కాదని అన్నారు.బీజేపీ పై తప్పుడు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను దారి మళ్ళిస్తున్నారని అన్నారు.రాబోయే రోజుల్లో ఇలాంటి మళ్ళీ పునరావృతం అవుతే బీజేపీ సహించదని హెచ్చరించారు. కార్యక్రమం లో బీజేపీ నాయకులు యువమోర్చ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా ట్రస్మా రాష్ట్ర కార్యవర్గ ప్రమాణ స్వీకారం..

## ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడిగా శివరాత్రి యాదగిరి...

### పాల్గొన్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హన్మంత్ రెడ్డి..







ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):
తెలంగాణలో గుర్తింపు పొందిన ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏర్పాటైన ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులుగా ప్రముఖ విద్యావేత్త శివరాత్రి యాదగిరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ట్రస్మా తెలంగాణ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం మహోత్సవం బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో ట్రస్మా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, నియోజకవర్గ పార్టీ ఇన్చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి విచ్చేసి ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన శివరాత్రి యాదగిరి ని సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రమంతా కూడా గర్వించే విధంగా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి బాధ్యతలు స్వీకరించడం ఎంతో అభినందించదగ్గ విషయమని అన్నారు. ట్రస్మా స్టేట్ జనరల్ సెక్రెటరీ ఐ.వి రమణ రావు, స్టేట్ ట్రెజరర్ జయసింహ గౌడ్ గా నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# నీరుగారుతున్న ప్రజాపంపిణీ వ్యవస్థ లక్ష్యం

## ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినా తగ్గని పేదరికం - కేంద్ర, రాష్ట్రాల తీరుతో మోసపోతున్న జనం

న్యూఢిలీ:
ప్రజా పంపిణీ వ్యవస్థ లక్ష్యం నీరుగారింది. ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినా పేదరికం మాత్రం తగ్గడం లేదు. ఏటికేడు ఉచిత పథకాల రూపకల్పన దీనిని సూచిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరుతో జనం మోసపోతున్నారు. పేదరికం పెరగడంతో రక్తహీనత, తల్లీబిడ్డల మరణాలు పెరిగిపోయాయి. దీంతో జాతీయ ఆహార భద్రత చట్టం ద్వారా గ్రామీణ జనాభాలో 75 శాతం, పట్టణ జనాభాలో 50 శాతం మందికి సబ్సిడీ ధాన్యం అందివ్వాలని కేంద్రం నిర్ణయించింది. కరోనా సమయంలో ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన కింద 2020 జనవరి 1నుండి ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. ఇంత కాలంగా ఆహార ధాన్యాల సబ్సిడీ అందిస్తున్న పేదరికం, ఆకలి బాధలు తగ్గకపోగా పెరిగాయి. ప్రపంచ ఆకలి సూచికలో 156 దేశాల్లో మన దేశం 110వ స్థానంలో ఉంది. సార్వత్రిక ప్రజా పంపిణీ విధానం అమలు చేయడం దీనికి కీలక పరిష్కారం అని సూచనలు వస్తున్నా కేంద్రం పెడచెవిన పెడుతోంది. స్వాతంత్ర్యానికి పూర్వం బ్రిటీష్ ప్రభుత్వం తమ వ్యాపార, కంపెనీల ప్రయోజనాల కోసం ఆహార పంటల సాగును తగ్గించి, వాణిజ్య పంటలను బలవంతాన అమలు చేయించారు. చరిత్రలో ఎన్నడూ ఎరగని ఆకలి, కరువులతో కోట్ల మంది భారతీయులు చనిపోయారు. స్వాతంత్ర్యానంతరం కేంద్ర ప్రభుత్వం ఆహార పంటల అభివృద్ధికి కొన్ని



చర్యలు చేపట్టినా, ప్రజల ఆకలి బాధలను తీర్చలేకపోయింది. మూలిగే నక్కపై తాటికాయ పడినట్లు 1960వ దశకంలో చైనా, పాకిస్తాన్‌లతో వచ్చిన యుద్ధాలు ఆహారధాన్యాల సమస్యను మరింత తీవ్రం చేశాయి. తిండిగింజల కొరత పెరిగింది. ఈ సమస్య పరిష్కారం కోసం ప్రజా పంపిణీ వ్యవస్థ ఆవిర్భవించింది. 1964లో ఆహారధాన్యాల కమిటీని ఏర్పాటు చేసి ఒకవైపు ఆహారధాన్యాల ధరల పెరుగుదలను, అక్రమ నిల్వలను అరికట్టడం, మరోవైపు పేదలకు తక్కువ ధరకు ఆహారధాన్యాలు అందించడం

ప్రారంభించారు. హరిత విప్లవం తర్వాత 1970-80 మధ్య గిరిజన ప్రాంత ప్రజలకు, క్రమంగా గ్రామ, పట్టణ పేదలకు విస్తరించారు. 1992 జూన్ నుండి పునరుద్ధరించబడిన ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా కరువు పీడిత ప్రాంతాలు, గిరిజన, ఎడారి ఉన్న 1775 ప్రాంతాల్లో ఈ పథకం ద్వారా బియ్యం, ఇతర నిత్యావసర సరుకులు అందించారు. 1977 నుండి లక్షిత ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సబ్సిడీ ఆహార ధాన్యాలు అందించారు. దారిద్య రేఖకు దిగువన ఉన్న వారికి కుటుంబానికి 20 కిలోల చొప్పున బియ్యం,


పేదల్లో మరింత పేదరికంలో వున్న వారికి 2002 నుండి అంత్యోదయ అన్న యోజన పథకం ద్వారా కటుంబానికి 35 కిలోలు ఇచ్చారు.
ఎన్.టి.రామరావు అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రారంభించిన రేషన్ బియ్యం అప్పట్లో సంచలనం సృష్టించింది. ఈ పథకాన్ని రద్దు చేయాలని ప్రయత్నించిన కాంగ్రెసు తర్వాతి కాలంలో రూపాయికే కిలో బియ్యం హామీ ఇవ్వాల్సి వచ్చింది. చంద్రబాబు ఈ బియ్యం పథకాన్ని కుదించడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. . వైసిపి పాలనలో ఇంటి వద్దకే బియ్యం అందించాల్సి వచ్చింది. ఇంత చేసినా రాష్ట్రంలో 2011 జనాభా లెక్కల ప్రకారం 54 శాతం మందికి మాత్రమే రేషన్ బియ్యం అందుతుంది. 2020 జనాభా ఆధారంగా చూస్తే 50 శాతం మందికి మాత్రమే అందుతుంది. బియ్యంతో పాటు, చక్కెర, కందిపప్పు, ఆయిల్, కిరోసిన్ లాంటి సరుకులు ఇవ్వాల్సి వుండగా బియ్యం మాత్రమే పంపిణీ అవుతుంది. పెరుగుతున్న ధరలు, తగ్గుతున్న ఉపాధితో జనం అల్లాడిపోతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రపంచంలో మూడో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని చెబుతున్న పాలకులు పేదలకు అవసరమైన కనీస నిత్యావసర సరుకులను మాత్రం ప్రజా పంపిణీ ద్వారా అందించడం లేదు. లక్షల టన్నుల ధాన్యం భారత ఆహార సంస్థ గిడ్డంగుల్లో మగ్గిపోతున్న పేదలకు ఎందుకు పంచడం లేదని సుప్రీంకోర్టు ప్రశ్నించిన తర్వాత కూడా పాలకుల తీరు మారలేదు.

కార్పొరేట్ కంపెనీలకు కోట్ల రాయితీలు ఇస్తున్న మోడీ ప్రభుత్వం రైతులను గట్టెక్కించే ప్రయత్నాలు చేయడం లేదు. దేశానికి సరిపడా తిండిగింజలు ఉత్పత్తి చేసేలా ప్రోత్సహించడం లేదు. దేశ ఆహార భద్రతలో కీలకంగా వ్యవహరిస్తున్న ఎఫ్‌సిఐ గోడౌన్లను మూసివేయడం లేదా ప్రైవేటీకరించడం ఈ ప్రభుత్వ విధానంగా కనిపిస్తోంది.గత 13 సంవత్సరాలుగా జనాభా లెక్కలు సేకరించకుండా 2011 లెక్కల ఆధారంగానే ప్రస్తుత ప్రజా పంపిణీ అమలు చేస్తున్నారు. ఒకే దేశం-ఒకే రేషన్ కార్డు అంటూ ఈ పథకాన్ని కుదించడానికి అనేక ప్రయత్నాలు కేంద్రం చేస్తోంది. 2013-14లో ఆహార సబ్సిడీ కోసం దేశ స్థూల జాతీయోత్పత్తిలో 0.8 శాతం ఖర్చు చేస్తుండగా, 2019-20లో 0.5 శాతానికి తగ్గించివేశారు. కరోనా సమయంలో అనివార్యంగా 2021-22లో 1.2 శాతానికి పెంచి ఆ తర్వాత 2023-24లో 0.7 శాతానికి తగ్గించివేశారు. ఎఫ్.సి.ఐ ద్వారా ఇస్తున్న సబ్సిడీకి 2021-22లో రూ.2,08,929 కోట్లు కేటాయించగా, 2023-24లో రూ. 1,37,207 కోట్లు మాత్రమే కేటాయించింది. దీనివల్ల బియ్యం, గోధుమల సేకరణ తగ్గింది. 2015-16లో 342.18 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం సేకరించగా, 2022-23లో 434.83 మెట్రిక్ టన్నులు మాత్రమే సేకరించారు. ఇదే కాలంలో గోధుమల సేకరణ 57 శాతం తగ్గింది. ఇవన్నీ సమీక్షించి పక్కాగా పథకాలను అమలు చేయాల్సిన సమయం ఇది.

# తిరుమలలో పూర్తికావచ్చిన వైకుఠ ఏకాదశి ఏర్పాట్లు

## పదిరోజులపాటు భక్తులకు ఉత్తర ద్వార దర్శనం -మహాకుంభమేళాలలో తిరుమల నమూనా ఆలయం

తిరుమల:
తిరుమలలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లు పూర్తి కావచ్చాయి. ఇలవైకుంఠం తిరుమలలో ఏటా వైకుంఠ ఏకాదశికి భారీగా భక్తులు తరలివస్తారు. ఈనెల 10న వైకుంఠ ఏకాదశి సందర్భంగా 10 రోజులపాటు వైకుంఠ ద్వారాలు తెరిచి ఉంచుతామని, అందుకు తగిన భద్రతా చర్యలు చేపట్టామని టిటిడి ఈఓ శ్యామలా రావు ప్రకటించారు. మహాకుంభమేళలో టిటిడి ప్రత్యేక ఏర్పాట్లు చేసిందన్నారు. జనవరి 13 నుండి ఫిబ్రవరి 26 వరకు జరగనుందని తెలిపారు. 2.89 ఎకరాల భూమి కుంభమేళా లో కేటాయించారని, అక్కడ నమూనా ఆలయాన్ని ఏర్పాటు చేస్తామని అన్నారు. శ్రీవారి ఆలయంలో జరిగే అన్నీ సేవలు, కైంకర్యాలు నమూనా ఆలయంలో నిర్వహిస్తామన్నారు. జనవరి 18, 26.. ఫిబ్రవరి 3, 26 తేదిలలో కళ్యాణోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. తిరుమల నుండి కుంభమేళాకి కళ్యాణ రథం ప్రారంభించారు. ఇకపోతే వైకుంఠ ద్వార దర్శన టికెట్లు ఉన్న వారికే పది రోజుల పాటు దర్శనం, టికెట్లు లేకుంటే దర్శనం లేదు అని స్పష్టం చేశారు. పది రోజుల్లో 7 లక్షలమంది దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేశామన్నారు. జనవరి 9 న సర్వదర్శన టికెట్లు జారీ నిలిపివేస్తున్నామని తెలిపారు. సిఫార్సు లేఖలు రద్దు చేశామన్నారు. వసతి ఎవరు




ముందు వస్తే వారికే కేటాయిస్తామని చెప్పారు. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేశామన్నారు. జనవరి 10న ఉదయం 4:30 గంటలకు విఐపీ దర్శనం ఉందన్నారు. 8:30 గంటలకు సామాన్య భక్తులు దర్శనం ఉంటుందన్నారు. ఏకాదశి నాడు స్వర్ణ రథం ఊరేగింపు ఉంటుందన్నారు. 12 గంటలకు వాహన మండపంలో భక్తులు కోసం ఉత్సవమూర్తు లుంటారని తెలిపారు. ద్వాదశి నాడు శ్రీవారి పుష్కరిణి లో చక్రస్నానం ఉంటుందన్నారు. 9వ తేది ఉదయం 5 గంటలకు తిరుమల తిరుపతి లో 94 కౌంటర్ లో టోకెన్ లు కేటాయిస్తున్నామన్నారు. 10, 11, 12 తేదిలకు 9 తేది కేటాయింపులున్నాయన్నారు. తక్కిన రోజుల్లో ఏరోజుకారోజు మూడు ప్రదేశాలలో టోకెన్ కేటాయిస్తామన్నారు. ఇప్పటికే ఆన్ లైన్ వైకుంఠ ద్వార దర్శన టికెట్లు కేటాయించామన్నారు. ప్రత్యేక దర్శనాలు రద్దు చేశామన్నారు. 12 వేల వాహనాలకు వాహన పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశామని తెలిపారు. విఐపీలకు రాంభకిఛ వద్దే వాహనాలు అనుమతిస్తామన్నారు. భద్రత పై ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. టోకెన్ ఇచ్చే కేంద్రాల వద్ద విజిలెన్స్, పోలీసుల సహాయంతో ఏర్పాట్లు చేశామన్నారు. అన్న ప్రసాద కేంద్రం ఉదయం ఆరు గంటల నుండి 12 గంటల వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఆలయంలో అలంకరణ ప్రత్యేక నిపుణులతో చేయిస్తున్నామన్నారు. మూడువేల శ్రీవారి సేవకుల సేవలు వాడుకుంటామని తెలిపారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వైకుంఠ ఏకాదశికి విఐపీల తాకిడి అధికంగా ఉన్న సందర్భంగా ప్రత్యేక భద్రత ఏర్పాటు చేస్తామన్నారు. సామాన్య భక్తులకు ఇబ్బందులు లేకుండా భద్రత కల్పిస్తామన్నారు. పార్కింగ్ ప్రదేశాలను ఏర్పాటు చేశామని తెలిపారు. భక్తులకు టికెట్ పైనే రూట్ మ్యాప్ ఏర్పాటు చేశామన్నారు. క్యూఆర్ కోడ్ ద్వారా తిరుమలలో రూట్ మ్యాప్ తెలుసుకోవచ్చునని చెప్పారు. మూడు వేలమందితో వైకుంఠ ఏకాదశి బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు.

# భారత భూభాగం ఆక్రమణ బంగ్లా కథనాలను తిప్పికొట్టిన బీఎస్ఎఫ్




న్యూఢిల్లీ,: భారత్‌లో 5 కిలోమీటర్ల మేరకు భూభాగాన్ని బంగ్లాదేశ్ సైన్యం ఆక్రమించుకొందన్న మీడియా కథనాలను సరిహద్దు భద్రతా దళం బీఎస్ఎఫ్ ఖండించింది. అవి పూర్తిగా బాధ్యతారాహిత్యమైన, ఆధార రహిత కథనాలని పేర్కొంది. 'నార్త్ 24 పరగణాస్ జిల్లాలో రాంఘాట్ గ్రామంలోని బగ్దా బ్లాక్‌లోని భూభాగంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇక్కడ అంతర్జాతీయ సరిహద్దు కొడల్యా నదీ తీరం నుంచి వెళుతుంది. ఇరువైపులా కచ్చితమైన హద్దులను గుర్తించి స్తంభాలు పాతి వేసిన కంచె ఉంది. ఇక ఈ సరిహద్దు వెంట బీఎస్ఎఫ్ గస్తీలో ఎటువంటి మార్పు జరగలేదు. ఒక్క అంగుళం భారత భూభాగాన్ని తీసుకోలేదు, తీసుకోలేరు కూడా. 1975 భారత్ బంగ్లా బోర్డర్ గైడ్‌లైన్స్ ఆధారంగా బీఎస్ఎఫ్, బీజీబీ వాటి విధులను ప్రశాంతంగా నిర్వహిస్తున్నాయి' అని బీఎస్ఎఫ్ దక్షిణ బెంగాల్ ఫ్రంటియర్ పేర్కొంది. అంతేకాదు.. కంచె లేని చోట్ల కూడా బంగ్లాదేశీల చొరబాట్లు, స్మగ్లింగ్ వంటివి జరగకుండా కఠినచర్యలు తీసుకొన్నట్లు బీఎస్ఎఫ్ వివరించింది. బంగ్లాదేశ్‌కు చెందిన మీడియాలోని కొన్ని వర్గాలు నిరాధారంగా వీటిని ప్రచారం చేస్తున్నాయని బీఎస్ఎఫ్ అభిప్రాయపడింది. అంతేకాదు.. బోర్డర్ గార్డ్స్ బంగ్లాదేశ్ (బీజీబీ) మోటార్ బోట్లు, ఏటీవీలతో డిసెంబర్ 19 నుంచి గస్తీ మొదలుపెట్టిందన్న ప్రచారాన్ని కూడా కొట్టిపారేసింది. మాల్దా జిల్లాలో సుక్‌దేబ్‌పుర్‌లో సరిహద్దుల వెంట బీఎస్ఎఫ్, బీజీబీ గార్డ్స్‌కు మధ్య ఫెన్సింగ్ విషయంలో గొడవ జరిగింది. భారత్ వైపు కంచె నిర్మాణానికి బంగ్లాదేశ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ తర్వాత కొద్దిసేపటికే అక్కడ గ్రామాల్లో ప్రజలు చేరుకొని వందేమాతరం, భారత్ మాతాకీ జై వంటి నినాదాలు చేశారు. ఆ తర్వాత బీఎస్ఎఫ్ దళాలు స్పందిస్తూ ముందస్తుగా ఇరుదేశాలు చేసుకొన్న ఒప్పందం ప్రకారం దానిని నిర్మిస్తున్నట్లు బీజీబీకి నచ్చజెప్పారు. ఆ తర్వాత తిరిగి కంచె పనులు మొదలు పెట్టారు.

# స్పేస్ నిర్మాణానికి ప్రధాని గ్రీన్ సిగ్నల్

## : ఇస్రో కొత్త చీఫ్

తిరువనంతపురం, జనవరి 08 ప్రజావినికిడి:
ప్రముఖ రాకెట్ శాస్త్రవేత్త వీ నారాయణన్‌ను ఇస్రో చీఫ్‌గా నియమించిన విషయం తెలిసిందే. ఇస్రో చాలా విజయవంతమైన దశలో ఉన్నదని, చంద్రయాన్-4తో పాటు గగన్‌యాన్ మిషన్లు తమ ముందు ఉన్నట్లు ఆయన తెలిపారు. ఇస్రో చైర్మెన్‌తో పాటు అంతరిక్ష శాఖ కార్యదర్శిగా నియమితుడైన సందర్భంగా వీ నారాయణన్ సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో మంది గొప్ప శాస్త్రవేత్తల నాయకత్వంలో సంస్థ కీర్తిగాంచిందని, అలాంటి సంస్థలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఇస్రో చాలా గొప్ప సంస్థ అని, గతంలో అనేక మంది గొప్ప నేతలు దీన్ని నడిపించారని, ఈ సంస్థలో భాగస్వామ్యం కావడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. ఓ ప్రశ్నకు బదులిస్తూ.. తన నియామకం గురించి తొలుత ప్రధాన మంత్రి కార్యాలయం నుంచి ఫోన్ వచ్చినట్లు వీ నారాయణన్ చెప్పారు. ప్రధానియే అన్నీ డిసైడ్ చేస్తున్నారని, పీఎంవో తనను కాంటాక్ట్ అయ్యిందని, ప్రస్తుతం ఇస్రో చైర్మెన్ ఎస్ సోమనాథ్ కూడా తనకు ఫోన్ కాల్ చేశారని, కొత్త అపాయింట్మెంట్ గురించి చెప్పినట్లు ఆయన వెల్లడించారు. త్వరలో



చేపట్టబోయే ఇస్రో ప్రాజెక్టుల గురించి మాట్లాడుతూ.. ఇస్రో చాలా కీలకమైన మిషన్లను చేపడుతున్నదని, ప్రస్తుతం ఇస్రో విజయవంతమైన దశలో వెళ్తోందన్నారు. చేపట్టబోయే ప్రాజెక్టుల గురించి వివరిస్తూ.. స్పేడెక్స్ మిషన్‌ను డిసెంబర్ 30వ తేదీన చేపట్టామని, జనవరి 9వ తేదీన స్పేడెక్స్ శాటిలైట్ల డాకింగ్ జరగనున్నట్లు ఆయన తెలిపారు. గగన్‌యాన్ కూడా ఇస్రో ముందున్న అతిపెద్ద ప్రోగ్రామ్ అని పేర్కొన్నారు. క్రూ లేకుండా మాడ్యూల్‌ను ప్రయోగించే దాని కోసం ఇస్రోలో పనులు జరుగుతున్నాయన్నారు. జీఎస్ఎల్వీ ద్వారా ఎన్వీఎస్ 02 నావిగేషన్ శాటిలైట్ను పంపేందుకు శ్రీహరికోటలో వర్క్ జరుగుతోందన్నారు. ఇస్రో మాక్ 3 వెహికిల్ ద్వారా అమెరికాకు చెందిన కమర్షియల్ శాటిలైట్‌ను కూడా



ప్రయోగించనున్నారు. గగన్‌యాన్ రాకెట్ అసెంబ్లింగ్‌కు చెందిన పనులు కూడా శ్రీహరికోట్లో ప్రోగ్రెస్ అవుతున్నాయి. చంద్రయాన్3 ద్వారా చంద్రుడి దక్షిణ ధ్రువంపై ల్యాండ్ అయిన విషయం అందరికీ తెలిసిందే అన్నారు. చంద్రయాన్ 4 ద్వారా ఆ ప్రదేశంలో చంద్రుడిపై ల్యాండ్ అయి, శ్యాంపిళ్లు సేకరించిన తర్వాత మళ్లీ తిరిగి వచ్చే రీతిలో పనులు జరుగుతున్నాయన్నారు. భారత స్పేస్ స్టేషన్‌ని సెటప్ చేసేందుకు ప్లాన్ జరుగుతోందన్నారు. స్పేస్ స్టేషన్ నిర్మాణం కోసం ప్రధాని మోదీ అనుమతి కూడా తమకు దక్కిందన్నారు. స్పేస్ స్టేషన్‌కు అయిదు మాడ్యూళ్లు ఉంటాయని, 2028లో స్పేస్ స్టేషన్‌కు తొలి మాడ్యూల్‌ను లాంచ్ చేసే రీతిలో అనుమతి దక్కిందన్నారు.

# ఇక ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉండవు..


- ఏపీ సర్కార్ సంచలన నిర్ణయం
- ఇంటర్ పరీక్షల నిర్వహణలో సంస్కరణలు తీసుకొచ్చిన ఏపీ ప్రభుత్వం
- ఇంటర్ సెకండ్ ఇయర్ పరీక్షలను మాత్రమే బోర్డు నిర్వహిస్తుందని వెల్లడి

అమరావతి,జనవరి 08 ప్రజావినికిడి:
ఇంటర్ పరీక్షల నిర్వహణలో ఏపీ ప్రభుత్వం సంస్కరణలను తీసుకొచ్చింది. వచ్చే ఏడాది నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ పరీక్షలు ఉండవని వెల్లడించింది. విద్యార్థులపై ఒత్తిడి తగ్గించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఇంటర్ విద్యామండలి కార్యదర్శి కృతికా శుక్లా తెలిపారు. జాతీయ కరికులం చట్టాన్ని అనుసరించి సంస్కరణలు చేపట్టినట్టు వెల్లడించారు. సైన్స్, ఆర్ట్స్, లాంగ్వేజెస్ సబ్జెక్టుల్లో సంస్కరణలు అమలు చేస్తామని కృతికా శుక్లా తెలిపారు. రానున్న విద్యా సంవత్సరం (2025-26) నుంచి ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో ఎన్సీఈఆర్టీ పుస్తకాలను పెడుతున్నామని... దీనివల్ల నీట్, జేఈఈ వంటి జాతీయ పోటీ పరీక్షలకు సులభతరం అవుతుందని చెప్పారు. సీబీఎస్ఈ విధానంతో ముందుకు సాగుతామని అన్నారు.సంస్కరణల్లో భాగంగానే ఇంటర్ ఫస్టియర్ పబ్లిక్ పరీక్షలను తొలగించామని తెలిపారు. తొలి సంవత్సరం పరీక్షలను ఆయా కాలేజీలే అంతర్గతంగా నిర్వహిస్తాయని... ఇంటర్ సెకండియర్ పరీక్షలను మాత్రం ఇంటర్ బోర్డు నిర్వహిస్తుందని చెప్పారు. సంస్కరణలపై ఈ నెల 26 లోగా సలహాలు, సూచనలు పంపవచ్చని తెలిపారు.



# చీరకట్టులో అందాల రాక్షసి

'అందాల రాక్షసి' సినిమాతో తెలుగు ప్రేక్షకుల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న లావణ్య, తన అందం, అభినయంతో ప్రత్యేక గుర్తింపు పొందారు. ఆమె కెరీర్ ప్రారంభంలోనే వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులను అలరించడంలో సక్సెస్ అయ్యారు. ఇక తాజాగా తన ట్రెడిషనల్ లుక్‌తో మళ్లీ సోషల్ మీడియాలో హీటెక్కించిన విధానం వైరల్ అవుతోంది.పీచ్ కలర్ చీరలో మెల్లగా మెరిసిపోతూ కనిపించిన లావణ్య ఫోటోస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చీరకట్టులో ఆమె అందం అభిమానులను ఆకర్షిస్తోంది. ఈ లుక్‌లో సింప్లిసిటీకి గ్లామర్ జోడించి తనదైన స్టైల్‌ను చూపించారు. లావణ్య త్రిపాఠి తన డ్రెస్సింగ్ చాయిస్‌తో ఎల్లప్పుడూ ప్రత్యేకమై నిలుస్తారు, ఈ సారి కూడా అదే ప్రూవ్ అయ్యింది. మెకప్ చాలా సాఫ్ట్‌గా ఉండగా, ఆమె సొగసైన జడ ధరించిన చెవిపోగులు, హుందాతనానికి తార్కాణంగా నిలిచాయి. అవకాశాలు తగ్గినా, సోషల్ మీడియాలో మాత్రం ఆమె క్రేజ్ తగ్గడం లేదు. ఇన్‌స్టాగ్రామ్‌లో లావణ్య తరచుగా తన అందాలను మెరిపిస్తూ, ఫ్యాన్స్‌ను కనువిందు చేస్తుంటారు. ఇటీవలనే ఆమె మెగా ఫ్యామిలీ కోడలిగా మారి కొత్త జీవితంలో అడుగు పెట్టారు. ప్రొఫెషనల్ లైఫ్‌ను, పర్సనల్ లైఫ్‌ను సమన్వయం చేస్తూ కెరీర్‌లో మరో హిట్ కోసం సిద్ధమవుతున్నారు. ఆమె గత చిత్రాల విషయానికి వస్తే, 'మిస్టర్,' 'సోగ్గాడే చిన్ని నాయన,' 'భలే భలే మగాడివోయ్' వంటి బ్లాక్ బస్టర్స్ ఆమె కెరీర్‌కు మంచి బూస్ట్ ఇచ్చాయి. ప్రస్తుతం 'సతీ లీలావతి' అనే ప్రాజెక్ట్‌తో బిజీగా ఉన్నారు. ఈ సినిమా ఆమెకు మరింత గుర్తింపు తీసుకొస్తుందని సినీ వర్గాలు ఆశిస్తున్నాయి. టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన ఇమేజ్‌ను నిలబెట్టుకున్న లావణ్య, పలు భాషల్లో కూడా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ట్రెడిషనల్ లుక్‌తో అలా మెరిసిపోయిన ఈ ఫోటోలు, మరోసారి ఆమె తన అందాన్ని ఎలా ప్రదర్శించాలో చూపిస్తున్నాయి. 'సతీ లీలావతి'తో మరోసారి ప్రేక్షకులను మెప్పించే పనిలో ఉన్న లావణ్య త్రిపాఠి, ఫ్యాన్స్‌ను మరింతగా ఆకట్టుకుంటారనే ఆశాభావం ఉంది. చూడాలి మరి అమ్మడు ఎంతవరకు సక్సెస్




# కేజీఎఫ్ తరువాత మరోసారి వైల్డ్ లుక్‌లో యష్

'కేజీఎఫ్, కేజీఎఫ్-2 చిత్రాలతో తెలుగు ప్రేక్షకులను కూడా ఆకట్టుకున్న కన్నడ కథానాయకుడు యష్. 'కేజీఎఫ్'లో ఆయన మాస్ లుక్‌కు, మాస్ అవతార్‌కు ప్రేక్షకులు ఫిదా అయిపోయారు. కేజీఎఫ్-2 తరువాత మరో సినిమా అంగీకరించడానికి చాలా సమయం తీసుకున్నారు యష్. తాజాగా ఆయన నటిస్తున్న చిత్రం 'టాక్సిక్'. పాన్ ఇండియా స్థాయిలో రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రాన్ని గీతు మోహన్‌దాస్ దర్శకత్వంలో మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ పతాకాలపై వెంకట్ కె.నారాయణ, యష్ నిర్మిస్తున్నారు. కాగా నేడు జనవరి 8న హీరో యష్ బర్త్‌డే సందర్భంగా ఈ చిత్రం నుంచి ఆయన లుక్‌తో పాటు గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్. ఏ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోనప్స్ నుంచి బర్త్‌డే పీక్ అంటూ యష్ బర్త్‌డే ట్రీట్‌ను వదిలారు నిర్మాతలు.

గ్లింప్స్ చూస్తుంటే బోల్డ్ కంటెంట్‌తో హాట్‌గా ఉంది. చిత్రం ప్రేక్షకుల అంచనాలకు మించి ఉండబోతుందని, కొత్తదనం కోసం తపించే యష్ ఈ చిత్రంలో ఎంతో డిఫరెంట్‌గా, మోర్ మాసివ్‌గా కనిపించబోతున్నాడని అంటోంది చిత్ర యూనిట్. భారీ ఖర్చుతో, ప్రముఖ తారాగణంతో రూపుదిద్దుకుంటోన్న ఈ చిత్రంలో ప్రేక్షకులు ఎన్నో షాకింగ్ అంశాలను చూస్తారని, వారికి సరికొత్త అనుభూతిని పంచే చిత్రంగా ఇది ఉండబోతుందని దర్శకురాలు గీతు మోహన్‌దాస్ చెబుతున్నారు

# మహిళ చనిపోయిన విషయం తెలిసి ఎంతో బాధపడ్డ :నిహారిక



'పుష్ప2' సినిమా ప్రీమియర్ షో సందర్భంగా చోటుచేసుకున్న తొక్కిసలాటలో ఒక మహిళ మృతి చెందిన సంగతి తెలిసిందే. ఇదే ఘటనలో తీవ్రంగా గాయపడ్డ ఆమె కుమారుడు హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనపై సినీనటి నిహారిక తొలిసారి స్పందించారు. ఇలాంటి ఘటనలుఎవరి ప్రమేయం లేకుండానే జరిగిపోతుంటాయని నిహారిక చెప్పారు. మహిళ చనిపోయిన విషయం తెలిసి ఎంతో బాధపడ్డానని అన్నారు. అందరి మద్దతుతో అల్లు అర్జున్ ఆ బాధ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడని చెప్పారు. తన తాజా చిత్రం 'మద్రాస్ కారన్' ప్రమోషన్స్ లో భాగంగా మాట్లాడుతూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. తన వృత్తిపరమైన, వ్యక్తిగత జీవితాలకు సంబంధించి కుటుంబ సభ్యుల సూచనలు, సలహాలు తీసుకుంటుంటానని నిహారిక చెప్పారు. కథల ఎంపికలో గందరగోళానికి గురైనప్పుడు అన్న వరుణ్ తేజ్ ను సంప్రదిస్తానని తెలిపారు. రామ్ చరణ్ అన్నతో ఎంతో సరదాగా ఉంటానని చెప్పారు. లుక్స్ విషయంలో అల్లు అర్జున్ ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటారని తెలిపారు. ప్రతి సినిమాకు ఆయన స్టైల్ మారుస్తుంటారని చెప్పారు. మరోవైపు నిహారిక హీరోయిన్ గా నటించిన 'మద్రాస్ కారన్' సినిమా ఈ నెల 10న విడుదల కానుంది.

# మినిస్టర్ నారా లోకేష్ గెస్ట్‌గా డాకు మహారాజ్ ఈవెంట్..!





నందమూరి బాలకృష్ణ బాబీ కాంబో లో వస్తున్న డాకు మహారాజ్ సినిమా సంక్రాంతి కానుకగా జనవరి 12న రిలీజ్ అవుతుంది. సితార ఎంటర్టైన్మెంట్ బ్యానర్ లో సూర్యదేవర నాగవంశీ ఈ సినిమా భారీ బడ్జెట్ తో నిర్మించారు. థమన్ సంగీతం అందించిన ఈ మూవీలో ప్రగ్యా జైశ్వాల్, శ్రద్ధ శ్రీనాథ్, ఊర్వశి రౌతెలా హీరోయిన్స్ గా నటించారు. సినిమా నుంచి ఇప్పటివరకు రిలీజ్ అయిన ప్రోమోస్ అన్ని అదిరిపోయాయి డాకు మహారాజ్ కోసం ఈమధ్యనే డల్లాస్ లో ఒక స్పెషల్ ఈవెంట్ నిర్వహించారు. అక్కడ ఉన్న నందమూరి ఫ్యాన్స్ అందరు ఈ ఈవెంట్ లో సూపర్ ఎంజాయ్ చేశారు. ఇక ఇప్పుడు మన దగ్గర ప్రీ రిలీజ్ ఈవెంట్ వెన్యూ ఇంకా టైమ్ ఫిక్స్ చేశారు. ఈసారి డాకు మహారాజ్ ఈవెంట్ రాయలసీమ లో చేస్తున్నారు. బాలకృష్ణ సినిమాలకు అక్కడ సూపర్ క్రేజ్ ఉంటుంది.. బాలయ్య చేసే యాక్షన్ సినిమాలకు అక్కడ ఒక రేంజ్ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉంటుంది. అందుకే ఈసారి అనంతపురం లో డాకు మహారాజ్ ఈవెంట్ ని ప్లాన్ చేశారు. జనవరి 9 సాయంత్రం 5 గంటలకు అనంతపురం శ్రీ నగర్ కాలనీ లో ఈ ఈవెంట్ జరగనుంది. ఈ ఈవెంట్ కి ఛీఫ్ గెస్ట్ గా నారా వారసుడు బాలకృష్ణ అల్లుడు ఆంధ్రప్రదేశ్ మినిస్టర్ నారా లోకేష్ అటెండ్ అవుతున్నారు.. దీనికి సంబందించిన అఫీషియల్ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. బాలయ్య సినిమా ఈవెంట్ కి మినిస్టర్ లోకేష్ గెస్ట్ గా రావడం సంథింగ్ స్పెషల్ అని చెప్పొచ్చు. ఈ వేదిక మీద మామ బాలకృష్ణ గురించి మినిస్టర్ అల్లుడు నారా లోకేష్ ఏం మాట్లాడుతారన్నది ఆసక్తి కరంగా మారింది. డాకు మహారాజ్ టీమ్ మాత్రం ఈ ఈవెంట్ ని చాలా స్పెషల్ గా ప్లాన్ చేస్తున్నారు. అంతేకాదు ఫ్యాన్స్ కి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈవెంట్ లో అటు బాలయ్య ఇటు లోకేష్ మామ అల్లుళ్ల హంగామాతో నందమూరి ఫ్యాన్స్ కి పండుగే అని చెప్పొచ్చు. బాలయ్య కెరీర్ లోనే హయ్యెస్ట్ బిజినెస్ చేసిన డాకు మహారాజ్ మీద భారీ హెూప్స్ ఉన్నాయి. మరి సినిమా ఏం చేస్తుంది అన్నది చూడాలి.ఫ్యాన్స్ మాత్రం సంక్రాంతి బ్లాక్ బస్టర్ డాకు మహారాజే అని ఫిక్స్ అయ్యారు

# హీరోయిన్ హనీరోజ్ పై లైంగిక వేధింపులు.. వ్యాపారవేత్త అరెస్ట్



సోషల్ మీడియా వేదికగా తనను లైంగిక వేధింపులకు గురిచేస్తున్నారంటూ సినీ నటి హనీరోజ్ పోలీసులకు ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. ఆమె ఫిర్యాదు మేరకు ఎర్నాకులం పోలీసులు 27 మందిపై కేసు నమోదు చేశారు. ఒక వ్యక్తి తనను ఉద్దేశపూర్వకంగా డబుల్ మీనింగ్ కామెంట్స్ చేస్తూ అవమానిస్తున్నాడని హనీరోజ్ తెలిపింది. అతను ఓ బిజినెస్ మేన్ (బాబీ చెమ్మనూరు) అని చెప్పింది. గతంలో కొన్ని కార్యక్రమాలకు తనను ఆహ్వానించాడని... అయితే ఇతర కారణాల వల్ల తాను వెళ్లలేదని... దీంతో తనపై ప్రతీకారం తీర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని తెలిపింది. తాను హాజరయ్యే ప్రతి ఈవెంట్ కు రావడం... వీలు కుదిరినప్పుడు కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం చేస్తున్నాడని చెప్పింది. అసభ్యకరంగా చేసే కామెంట్లను తాను సహించలేనని... అందుకే తాను పోలీసులను ఆశ్రయించానని తెలిపింది. మరోవైపు, హనీరోజ్ ఫిర్యాదు మేరకు బాబీ చెమ్మనూరును పోలీసులు అరెస్ట్ చేశారు. ఆయనపై నాన్ బెయిలబుల్ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ సందర్భంగా హనీరోజ్ స్పందిస్తూ... తనకు ఇప్పుడు ఎంతో సంతోషంగా ఉందని తెలిపింది. ఈ విషయాన్ని తాను ఇప్పటికే సీఎం పినరయి విజయన్ దృష్టికి తీసుకెళ్లానని... నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తనకు మాట ఇచ్చారని వెల్లడించింది.

# హీరో విశాల్ ఆరోగ్యంపై ఫుల్ క్లారిటీ ఇచ్చిన సినీ నటి ఖుష్బూ



తమిళ స్టార్ హీరో విశాల్ కు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. 'మదగదరాజ' సినిమా ఈవెంట్ లో ఆయన వణుకుతూ కనిపించారు. దీంతో, ఆయన అభిమానులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఆయన జ్వరంతో బాధపడుతున్నారని టీమ్ చెప్పినప్పటికీ... ఆయన ఆరోగ్యం గురించి అభిమానులు వాకబు చేస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో విశాల్ ఆరోగ్యం గురించి సీనియర్ నటి ఖుష్బూ క్లారిటీ ఇచ్చారు. ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... విశాల్ ఢిల్లీలో ఉన్నప్పుడే ఆయనకు జ్వరం వచ్చిందని తెలిపారు. 'మదగదరాజ' సినిమా 11 ఏళ్ల తర్వాత రిలీజ్ అవుతోందని... అందుకే అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ఈవెంట్ కు వచ్చారని వెల్లడించారు. 103 డిగ్రీల జ్వరంతో విశాల్ వణికిపోయాడని ఖుష్బూ తెలిపారు. ఇంత జ్వరంతో ఎందుకు వచ్చావని తాను అడిగితే... 11 ఏళ్ల తర్వాత ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తోందని, అందుకే కచ్చితంగా రావాలనుకున్నానని చెప్పాడని వెల్లడించారు. ఈవెంట్ పూర్తికాగానే విశాల్ ను ఆసుపత్రికి తీసుకెళ్లామని... ఆయన ఇప్పుడు కోలుకుంటున్నాడని తెలిపారు. ఎవరూ కంగారు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. ఈ సినిమా కోసం విశాల్ ఎంతో కష్టపడ్డాడని కితాబునిచ్చారు. విశాల్, తాను కలిసి పని చేయలేదని... కానీ ఇద్దరం ఎంతో ఆత్మీయంగా ఉంటామని ఖుష్బూ తెలిపారు. తొలిసారి తామిద్దరం ఒక పార్టీలో కలిశామని... ఆ తర్వాత ఇద్దరి మధ్య మంచి అనుబంధం ఏర్పడిందని చెప్పారు. విశాల్ చాలా టాలెంటెడ్ ఆర్టిస్ట్ అని... ఆయన నటించిన కొన్ని సినిమాలు తనకు ఎంతో ఇష్టమని అన్నారు. మిగతా హీరోలను తాను 'మీరు' అని సంబోధిస్తానని... కానీ విశాల్ తో మాత్రం సరదాగా మాట్లాడతానని చెప్పారు. విశాల్ హీరోగా, వరలక్ష్మి శరత్ కుమార్, అంజలి హీరోయిన్లుగా 'మదగదరాజ' సినిమా తెరకెక్కింది. ఈ సినిమాకు ఖుష్బూ భర్త సుందర్ దర్శకత్వం వహించారు. 11 ఏళ్ల తర్వాత ఈ నెల 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు వస్తోంది.

Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613